# క్షీరాబ్ధిద్వాదశి పూజావిధానం



అవిఘ్నమస్తు శుభమస్తు

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ |
ప్రసన్న వదనం ధ్యాయే త్సర్వ విఘ్నోప శాంతయే ॥

ఆచమ్య:

1 . ఓం కేశవాయ స్వాహా
2 . ఓం నారాయణాయ స్వాహా
3 . ఓం మాధవాయ స్వాహా
4. ఓం గోవిందాయ నమః అని చేతులు కడుగు కోవాలి.
5 . విష్ణవే నమః
6 . ఓం మధుసూదనాయ నమః
7. ఓం త్రివిక్రమాయ నమః
8. ఓం వామనాయ నమః
9 . ఓం శ్రీధరాయ నమః
10 . ఓం హృషీ కేశాయ నమః
11 . ఓం పద్మనాభాయ నమః
12. ఓం దామోదరాయ నమః
13. ఓం సంకర్షణాయ నమః
14. ఓం వాసుదేవాయ నమః
15. ఓం ప్రద్యుమ్నాయ నమః
16 . ఓం అనిరుద్ధాయ నమః

www.sanatanadharm.com

అమరానాథ్ అమర్

# క్షీరాబ్ధిద్వాదశి పూజావిధానం



17. ఓం పురుషోత్తమాయ నమః

18 . ఓం అధోక్షజాయ నమః

19 . ఓం నార సింహాయ నమః

20 . ఓం అచ్యుతాయ నమః

21 . ఓం జనార్ధనాయ నమః

22 . ఓం ఉపేంద్రాయ నమః

23. ఓం హరయే నమః

24 . ఓం శ్రీ కృష్ణాయ నమః

శ్లో ॥ ఉత్తిష్టంతు భూత పిశాచాః యేతే భూమి భారకాః
యేతేషామ విరోదేన బ్రహ్మ కర్మ సమారభే ||

**ప్రాణాయామమ్య:**

ఓం భూః ఓం భువః ఓం సువః - ఓం మహః -
ఓం జనః ఓం తపః - ఓగ్ సత్యం ఓం తత్
సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహీ దీయో యోనః
ప్రచోదయాత్ ఓం ఆపోజ్యోతిర సోమ్మృతం బ్రహ్మ
భూర్భువ స్సువరోం.

**సంకల్పము :** మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా
శ్రీ పరమేశ్వర ముద్ధిశ్య శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం శుభే
శోభన ముహూర్తే శ్రీ మహావిష్ణో రాజ్ఞయా
ప్రవర్తమానస్య అద్య బ్రహ్మణః ద్వితీయ పరార్ధే

www.sanatanadharm.com

# క్షీరాబ్ధిద్వాదశి పూజావిధానం



శ్వేత వరాహ కల్పే వైవస్వత మన్వంతరే కలియుగే ప్రథమ పాదే జంబూ ద్వీపే భరత వర్షే భరత ఖండే మేరోర్దక్షిణ దిగ్భాగే శ్రీ శైలస్య ఈశాన్య ప్రదేశ్ ఆగ్నేయ ప్రదేశ్, గంగా గోదావర్యో /కృష్ణా గోదావర్యో/ కృష్ణా కావేర్యో మధ్య ప్రదేశే, స్వగృహే / శోభన గృహే, సమస్త దేవతా బ్రాహ్మణ హరి హర సన్నిదౌ అస్మిన్ వర్తమానే వ్యావహారిక చాంద్రమానేన. సంవత్సరే, దక్షిణాయనే, శరత్ ఋతు, కార్తీకమాసే.......పక్షే, .....తిథౌ(ఆరోజు తిథి) ........వాసరే (ఆ రోజు ఏ వారమైనది చెప్పుకొని )

శుభ నక్షత్రే, శుభయోగే, శుభ కరణే ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభ తిథౌ మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర పరమేశ్వర ప్రీ త్య ర్థం ( పు రుషు లైన చో ) శ్రీమాన్.. గోత్ర స్య .. నా మ ధే యః, శ్రీమతః ......గోత్రస్య .......నామదేయస్య (అనియు), (స్త్రీలైనచో) శ్రీమతి ....... ..... నామదేయవతి, శ్రీమత్యాః .... గోత్ర వత్యాః నామధేయవత్యాః అనియు (పూజచేయువారి గోత్రము, నామము చెప్పి ) నామదేయస్యః ధర్మపత్నీ సమేతస్యః (పురుషులైనచో ) మమ సహ కుటుంబస్య, క్షేమస్థైర్య విజయాయురారోగ్య ఐశ్వర్యాభి వృద్ధ్యర్థం, ధర్మార్ధ కామ మోక్ష

www.sanatanadharm.com అమరానాథ్ అమర్

# క్షీరాబ్ధిద్వాదశి పూజావిధానం



ఫల పురుషార్ధ సిద్ధ్యర్ధం, పుత్ర పౌత్రాభి వృధ్యర్ధం, సకల విధ మనోవాంచాఫల సిద్ధ్యర్ధం తులసి ధాత్రి సహిత లక్ష్మీ నారాయణ దేవతా ముద్దిశ్య తులసి ధాత్రి సహిత లక్ష్మీ నారాయణ దేవతా ప్రీత్యర్ధం కల్పోక్త విధానేన యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే. ఆదౌ నిర్విఘ్నేన పరి సమాప్యర్ధం గణాధిపతి పూజాం కరిష్యే. తతంగం కలశారాధనం కరిష్యే.

**కలశారాధన:**

కలశస్య ముఖే విష్ణు: కంటే రుద్ర స్సమాశ్రితః
మూలే తత్ర స్థితో బ్రహ్మ మధ్యే మాతృ గణా స్మృతాః
ఋగ్వేదో ధ యజుర్వేద స్సామవేదో హ్యధర్వణః
అంగైశ్చ సహితా స్సర్వే కలశాంబు సమాశ్రితః
గంగైచ యమునే చైవ కృష్ణ, గోదావరి, సరస్వతి
నర్మదా సింధు కావేర్యా జలేస్మిన్ సన్నిధం కురు.

ఆయాంతు శ్రీ తులసీ ధాత్రి సహిత శ్రీ లక్ష్మీ నారాయణ పూజార్ధం దురితక్షయ కారకాః కలశోదకేన ఆత్మానం సంప్రోక్ష్య పూజా ద్రవ్యాణి సంప్రోక్ష్య అని కలశములోని పువ్వుతో గాని,ఆకుతో గాని చల్లాలి తన మీద, పూజాద్రవ్యాలమీద జల్లాలి.

# క్షీరాబ్ధిద్వాదశి పూజావిధానం



## గణపతి పూజ:

సుముఖశ్చైక దంతశ్చ కపిలో గజ కర్ణక
లంబోరశ్చ వికటో విఘ్నరాజో వినాయకః
ధూమ కేతు ర్గణాధ్యక్షః పాలచంద్రో గజాననః
వక్ర తుండ శ్శూర్ప కర్ణో హేరంభః స్కంద పూర్వజః
షోడ శైతాని నామాని యః పటే. యాపి
విద్యా రంభే వివాహేచ ప్రవేశే నిర్గమే తథా
సంగ్రామే సర్వ కార్యేషు విఘ్నస్త స్యన జాయతే

## తులసి ధాత్రి సహిత లక్ష్మి నారాయణ పూజ:

### ధ్యానం :

శ్లో || దక్షిణాగ్ర కరే శంఖం పద్మంత స్వాప్యదః కరే
చక్ర మూర్ధ్వ కరే నామే గదాంత స్యాయదః కరే
దదానాం సర్వ లోకేశం సర్వా భరణ భూషితం
క్షీరాబ్ధి శయన దేవం ధ్యాయేన్నారాయణ ప్రభుం
తులసీ దాత్రీ సహిత లక్ష్మీ నారాయణ స్వామినే నమః
ధ్యాయామి ధ్యానం సమర్పయామి.

### ఆవాహనం :

శ్లో || ఆవాహయామి దేవత్వం పూజార్ధ మహహే ప్రభో||
దేవ దేవేశ సర్వ దేవ గణై స్సహ ||
తులసీ దాత్రీ సహిత లక్ష్మీ నారాయణ స్వామినే నమః

# క్షీరాబ్ధిద్వాదశి పూజావిధానం



ఆవాహయామి ఆవాహనార్ధం అక్షతాం సమర్పయామి.

**ఆసనం :**

శ్లో ॥ అనేత హార సంయుక్తం నానామణి విరాజితం
రత్న సింహాసనం దేవ ప్రీత్యర్ధ ప్రతి గృహ్యతాం ॥
తులసీ దాత్రీ సహిత లక్ష్మీ నారాయణ స్వామినే నమః
నవరత్న ఖచిత సింహాసనం సమర్పయామి.
సింహాసనార్ధం అక్షతాం సమర్పయామి.

**అర్ఘ్యం:**

శ్లో ॥ నిష్కళంక గుణా రాధ్య జగత్త్రితయ రక్షక
అర్ఘ్యం గృహాణ మద్దత్తం శుద్ధోదక వినిర్మితం
తులసీ ధాత్రి సహిత లక్ష్మీ నారాయణ స్వామినే నమః
హస్తాః అర్ఘ్యం సమర్పయామి.

**పాద్యం:**

శ్లో ॥ పద్మనాభ సురారాధ్య పాదాంభుజ శుభ ప్రద
పాద్యం గృహాణ భగవాన్ మయానీతం శుభావహం
తులసీ ధాత్రి సహిత లక్ష్మీ నారాయణ స్వామినే నమః
పాదౌ : పాద్యం సమర్పయామి.

**ఆచమనీయం :**

శ్లో॥ సర్వ రాధ్య నమస్తేస్తు సంసారార్ణవ తారక
గృహాణ దేవ మదత్తం పరమాచామనీయకం

www.sanatanadharm.com అమరనాథ్ అమర్

# క్షీరాబ్ధిద్వాదశి పూజావిధానం



తులసీ దాత్రీ సహిత లక్ష్మీ నారాయణ స్వామినే నమః
ఆచమనీయం సమర్పయామి.

మధుపర్కం :-

శ్రీ తులసీ దాత్రీ సహిత లక్ష్మీ నారాయణ స్వామినే నమః
మధుపర్కం సమర్పయామి

పంచామృత స్నానం :

శ్లో।। స్వపాద పద్మ సంభూత గంగా శోదిత విష్ణవ
పంచామృతై స్నాపయిష్యే తతః శుద్ధోద కేనేచ
తులసీ ధాత్రి సహిత లక్ష్మీనారాయణ స్వామినే నమః
పంచామృత స్నానం సమర్పయామి.

శుద్ధోదక స్నానం :-

శ్రీ తులసీ దాత్రీ సహిత లక్ష్మీనారాయణ స్వామినే నమః
శుద్ధోదక స్నానం సమర్పయామి .

వస్త్ర యుగ్మం :

శ్లో।। విర్యు వ్విలాస రమ్యేణ సర్వ వస్త్తేణ సంయతం
వస్త్ర యుగ్మం గృహాణేదం భక్త్యా దత్తం మయా ప్రభో
తులసీ దాత్రీ సహిత లక్ష్మీ నారాయణ స్వామినే నమః
వస్త్ర యుగ్మం సమర్పయామి

# క్షీరాబ్ధిద్వాదశి పూజావిధానం



## యజ్ఞోపవీతం :

శ్లో ।। నారాయణ నమస్తేస్తు నాక నాధాధి పూజితం
స్వర్ణో పవీతం మద్దతం స్వర్ణ దం ప్రతి గృహ్యతాం
తులసీ దాత్రీ సహిత లక్ష్మీ నారాయణ స్వామినే నమః
ఉపవీతం సమర్పయామి.

## గంధం :

శ్లో ।। రమాలింగన సంసక్త కాశ్మీర వక్షసే :
కస్తూరి మిళితం దాస్యే గంధం ముక్తి ప్రదాయకం
తులసీ దాత్రీ సహిత లక్ష్మీ నారాయణ స్వామినే నమః
రమ్య గంధం సమర్పయామి.

## అక్షతలు :

శ్లో ।। అక్షతాన్ ధవళాన్ శుభ్రాన్ పక్షి రాజ ధ్వజా వ్యయ
గృహాణ దేవ దేవేశ కృపయా భక్త వత్సల
తులసీ దాత్రీ సహిత లక్ష్మీ నారాయణ స్వామినే నమః
అక్షతాన్ సమర్పయామి.

## పుష్పం :

శ్లో ।। బిల్వపు దళ తులసీ దళ మల్లికాభి,
స్వాం పూజయామి జగదీశ్వర వాసుదేవః
తులసీ దాత్రీ సహిత లక్ష్మీ నారాయణ స్వామినే నమః
పుష్పాణి సమర్పయామి.

www.sanatanadharm.com

అమరానాథ్ అమర్

# క్షీరాబ్ధిద్వాదశి పూజావిధానం



## అధాంగ పూజ :

పాదావనత కేశాయ నమః పాదౌ పూజయామి,
నివృత్తిని మేషాది కాలాత్మనే నమః జంఘే పూజయామి,
,విశ్వరూపాయ నమః జానునీ పూజయామి,
జగన్నాదాయనమః గుహ్యం పూజయామి,
పద్మనాభాయ నమః నాభిం పూజయామి,
కుక్షి స్థాకిల విష్టపాయ నమః కుక్షిం పూజయామి,
లక్ష్మీ విలస ద్వక్షసే నమః వక్షః పూజయామి,
చక్రాది హస్తాయ నమః హస్తాన్ పూజయామి,
కంబు కంటాయ నమః కంటం పూజయామి,
చంద్ర ముఖాయ నమః ముఖం పూజయామి,
వాచస్పతయే నమః వక్త్రం పూజయామి,
కేశవాయ నమః నాసికం పూజయామి,
నారాయణే నమః నేత్రే పూజయామి,
గోవిందాయ నమః శ్రోత్రే పూజయామి,
నిగమ శిరో గమ్యాయ నమః శిరః పూజయామి,
సర్వేశ్వరాయ నమః సర్వాణ్యం గాని పూజయామి.

**అష్టోత్తర శతనామావళి :** ఓం విష్ణవే నమః
ఓం లక్ష్మీ పతయే నమః ఓం కృష్ణాయ నమః
ఓం వైకుంటాయ నమః

www.sanatanadharm.com

అమరానాథ్ అమర్

# క్షీరాబ్ధిద్వాదశి పూజావిధానం



ఓం గరుడ ధ్వజాయ నమః ఓం పరబ్రహ్మణే నమః
ఓం జగన్నాధాయ నమః | ఓం వాసుదేవాయ నమః
ఓం త్రివిక్రమాయ నమః ఓం హంసాయ నమః
ఓం సమగ్ర మదనాయ నమః ఓం హరయే నమః
ఓం శుభప్రదాయ నమః ఓం మాధవాయ నమః
ఓం పద్మనాభాయ నమః ఓం హృషీ కేశాయ నమః
ఓం సనాతనాయ నమః ఓం నారాయణాయ నమః
ఓం మధు పతయే నమః
ఓం రతా రోక్ష్య వాహనాయ నమః
ఓం ధైత్యాంతకాయ నమః
ఓం శింసుమారాయ నమః ఓం శ్రీ కరాయ నమః
ఓం కపిలాయ నమః ఓం పుండరీ కాక్షాయ నమః
ఓం స్థితి ప్రత్యై నమః ఓం పరాత్పరాయ నమః
ఓం వనమాలినే నమః ఓం యజ్ఞ రూపాయ నమః
ఓం చక్ర రూపాయ నమః ఓం గదాధరాయ నమః
ఓం ఉపేంద్రాయ నమః ఓం కేశవాయ నమః
ఓం భూమజనకాయ నమః ఓం శేష శాయినే నమః
ఓం చతుర్భుజాయ నమః
ఓం పాంచజన్య ధరాయ నమః ఓం శ్రీమతే నమః |

www.sanatanadharm.com

అమరానాథ్ అమర్

# క్షీరాబ్ధిద్వాదశి పూజావిధానం



ఓం శార్ఙ్ణాయ నమః ఓం జనార్ధనాయ నమః
ఓం పీతాంబర ధరాయ నమః ఓం దేవాయ నమః
ఓం సూర్య చంద్ర విలోచనాయ నమః
ఓం మత్స్య రూపాయ నమః ఓం కూర్మ తనవే నమః
ఓం క్రోధరూపాయ నమః ఓం హృషీ కేశాయ నమః
ఓం వామనాయ నమః ఓం భార్గవాయ నమః
ఓం రామాయ నమః ఓం హలినే నమః
ఓం కల్కినే నమః ఓం హరా ననాయ నమః
ఓం విశ్వంభరాయ నమః ఓం ధృవాయ నమః
ఓం దత్తాత్రేయాయ నమః ఓం అచ్యుతాయ నమః
ఓం అనంతాయ నమః ఓం రథ వాహనాయ నమః
ఓం ముకుందాయ నమః
ఓం ధన్వంతరే నమః ఓం శ్రీనివాసాయ నమః
ఓం ప్రద్యుమ్నాయ నమః ఓం పురుషోత్తమాయ నమః
ఓం శ్రీ వత్స కౌస్తుభ ధరాయ నమః
ఓం మురారాతయే నమః ఓం అదోక్షజాయ నమః
ఓం ఋషభాయ నమః ఓం మోహినీ రూపాయ నమః
ఓం ధరాయ నమః ఓం సంకర్షనాయ నమః
ఓం ప్రధవే నమః ఓం క్షీరాబ్ధి శాయినే నమః
ఓం భూతాత్మనే నమః ఓం అనిరుద్ధాయ నమః

www.sanatanadharm.com
నాథ్ అమర్

# క్షీరాబ్ధిద్వాదశి పూజావిధానం



ఓం భక్త వత్సలాయ నమః ఓం నారాయణాయ నమః
ఓం గజేంద్ర వరదాయ నమః ఓం త్రియే నమః
ఓం సూర్య మండల మధ్యగాయ నమః
ఓం సనకాది మునీ ధ్యేయాయ నమః
ఓం భగవాశతే నమః ఓం శంకర ప్రియాయ నమః
ఓం వీర గందాయ నమః ఓం ధరా కాంతాయ నమః
ఓం వేదాత్మనే నమః ఓం బాదరాయ ణాయ నమః
ఓం భాగీ రదీ జన్మ భూమినే నమః
ఓం పాద పద్మాయ నమః ఓం సతాం ప్రభవే నమః
ఓం స్వభవే నమః ఓం విభవే నమః |
ఓం ఘన శ్యామాతవాసనే నమః
ఓం శ్వేత ద్వీప వానినేవ్యాయ నమః
ఓం గోవిందాయ నమః ఓం బ్రహ్మ జనకాయ నమః
ఓం కైటభాసుర మర్ధనాయ నమః ఓం శ్రీధరాయ నమః
ఓం కాయ ణమః ఓం జగత్కార ణాయ నమః
ఓం అవ్యయాయ నమః ఓం దశావతారాయ నమః
ఓం శాంతాత్మనే నమః
ఓం లీలా మానుష విగ్రహాయ నమః
ఓం దామొధరాయ నమః ఓం విరాట్ రూపాయా నమః
ఓం భూత భవ్య భవిత్రు భవనే నమః

www.sanatanadharma.com

అమరానాథ్ అమర్

# క్షీరాబ్ధిద్వాదశి పూజావిధానం



**విష్ణ్వష్టోత్తర శతనామావళిసమాప్తాః**

**ధూపం:-**

శ్లో ॥ దశాంగం గగ్గులో పేతం చంద నాగరు వాసితం
ధూపం గృహాణ దేవేశ ధూర్జటి స్తుత సద్గుణ
తులసీ దాత్రీ సహిత లక్ష్మీనారాయణ స్వామినే నమః
ధూప మాఘ్రాపయామి.

**దీపం:-**

శ్లో ॥ అజ్ఞాన ద్వాంత నాశాయ అఖండా లోక శాలినే
ఘృతాకావర్తి సంయుక్త దీపం దాస్యామి శక్తితః
తులసీ దాత్రీ సహిత లక్ష్మీ నారాయణ స్వామినే నమః
దీపం దర్శయామి.

శ్లో ॥ పృదు కానిక్షు ఖండాంశ్చ కదళీ ఫల సంయుతం.
దాపయిష్యే భవతీ త్యై గృహాణ సురవందిత
తులసీ దాత్రీ సహిత లక్ష్మీ నారాయణ స్వామినే నమః
నైవేధ్యం సమర్పయామి.

**తాంబూలం :**

శ్లో ॥ పూగీ ఫల సమాయుక్తం నాగవల్లీ దళైర్యుతం
విస్తీర్ణ కర్పూరేణ సుశం మిశ్రమ తాంబూలం స్వీకురు ప్రభో
తులసీ దాత్రీ సహిత లక్ష్మీ నారాయణ స్వామినే నమః
తాంబూలం సమర్పయామి.

www.sanatanadharmam.com

అమరానాథ్ అమర్

# క్షీరాబ్ధిద్వాదశి పూజావిధానం



## నీరాజనం:

తులసీ దాత్రీ సహిత లక్ష్మీ నారాయణ స్వామినే నమః
నీరాజనం సమర్పయామి.

## మంత్రపుష్పం :

శ్లో // పుష్పాంజలిం ప్రదాస్యామి భక్త్యా దత్తా మిదం ప్రభో
అనుగ్రహ హేణ మాం రక్ష దేవ దేవ దయానిధే
తులసీ దాత్రీ సహిత లక్ష్మీ నారాయణ స్వామినే నమః
మంత్రపుష్పం సమర్పయామి.

## ప్రదక్షిణం :

శ్లో // ప్రదక్షిణం కరిష్యామి సర్వ భ్రమ నివారణం
సంసార సాగరాన్మాంత్వం ముద్ధర స్వ మహాప్రభో
శ్లో // యానికానిచ పాపాని జన్మాంతర క్రుతానిచ
తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదే పదే //
తులసీ దాత్రీ సహిత లక్ష్మీనారాయణ స్వామినే నమః
ఆత్మ ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి.

## పూజా ఫల సమర్పణమ్ :

శ్లో // యస్య స్మృత్యాచ నామోక్త్యా తపం పూజా క్రియాది షు
యాన సంపూరతాం యాతి సద్యో వందే తమచ్యుతమ్
మంత్ర హీనం క్రియాహీనం భక్తి హీనం మహేశ్వర /
యత్పూజితం మయాదేవ పరిపూర్ణం తదస్తుతే //

www.sanatanadharm.com

అమరనాథ్ అమర్

# క్షీరాబ్ధిద్వాదశి పూజావిధానం



అనయా ధ్యానా వాహనాది షోడశోపచార పూజయాచ
భగవాన్ సర్వాత్మకః
శ్రీ...........సుప్రీత స్సుప్రసన్నో వరదో భవతు .
ఏతం శ్రీ ...ర్పణ మస్తు అంటూ అక్షతలు నీటితో పాటు
అరవేణంలో వదలవలెను.
'శ్రీ ................ప్రసాదం శిరసా గృష్ణమి.
పూజా విధానం సంపూర్ణమ్.

## క్షీరాబ్ధి ద్వాదశి వ్రత కథ

పూర్వము ధర్మరాజు రాజ్యము పోగొట్టుకొని తమ్ములతో గూడి ద్వైతవనమందుండగా, నచ్చటికి అనేక ఋషులతోఁ గూడి వ్యాసులవారు వచ్చిరి. అట్లు వచ్చిన వ్యాసుని గని ధర్మరాజు తగుపూజలు సలిపి కూర్చొండబెట్టి తానును వారి యనుజ్ఞ బొంది కూరుచుడి కొంతతడువు మాటలాడి యాయనతో 'స్వామీ! మీరు ఎల్లధర్మములను ఉపదేశించదగిన మహానుభావులు. మీకు దెలియని దర్మసూక్ష్మములు లేవు. మనుష్యులకు సర్వకామములను ఏ యుపాయము చేత సిద్ధించునో సెలవిండు, అని యడుగగా వ్యాసుడు 'నాయనా! మంచి ప్రశ్న చేసినావు. ఈ విషయమునే పూర్వం నారదమహాముని బ్రహ్మనడుగగా నాతడు

www.sanatanadharm.com అనురాధ అమర్

# క్షీరాబ్ధిద్వాదశి పూజావిధానం



సర్వకామప్రదములగు రెండు వ్రతములు చెప్పినాడు. క్షీరాబ్ధి ద్వాదశి వ్రతము, క్షీరాబ్ధి శయన వ్రతము అను నా రెండు వ్రతములలో క్షీరాబ్ధి ద్వాదశీవ్రతమును నీకు జెప్పెదను వినుము. కార్తిక శుక్ల ద్వాదశి నాడు ప్రొద్దుకూఁకిన తర్వాత పాలసముద్రము నుండి లేచి మహావిష్ణువు సమస్త దేవతల తోడును, మునులతోడును, లక్ష్మి తోడును గూడి బృందావనమునకు వచ్చి యుండి, యొక ప్రతిజ్ఞ చేసినాడు. ఏమనగా ఏ మానవుడైనను ఈ కార్తిక శుద్ధ ద్వాదశి నాటి కాలమున సర్వమునులతో, దేవతలతో గూడి బృందావనమున వేంచేసియున్న నన్ను లక్ష్మీదేవితో గూడ పూజించి తులసిపూజచేసి తులసికథను విని భక్తితో దీపదానము చేయునోవాడు స ర్వపాపములు వీడి నా సాయుజ్యమును బొందును. అని శపథము చేసినాడు గాన నీవును పుణ్యకరమైన ఆ వ్రతమును చేయుము, అని వ్యాసుడు చెప్పగా విని ధర్మరాజు అయ్యా ఈ వ్రతము చేయవలసిన విధాన మెట్టిదో నాకు జెప్పమని యడుగగా వ్యాసిడిట్లు చెప్పదొండగెను. ' దర్మరాజా! ఏకాదశి నాడు ఉపవాసము చేసి ద్వాదశి పారణ చేసికొని సాయంకాలమున మరల స్నానము చేసి శుచియై

www.sanatanadharm.com శివనాథ్ అమర్

# క్షీరాబ్ధిద్వాదశి పూజావిధానం



తులసికోట దగ్గర చక్కగా శుద్ధి చేసి ఐదు వన్నెల మ్రుగ్గుల పెట్టి పలువిధముల నలంకరించి తులసీ మాలమందు లక్ష్మీసహితుడైన విష్ణువును తులసిని భక్తితో సర్వోపచారములతోను బూజించి నైవేద్యమైన తర్వాత కొబ్బెర, బెల్లము, ఖర్జూరము, అరటిపండ్లు, చెఱుకుముక్కలు సమర్పించి తాంబూలనీరాజనములొసగి మంత్రపుష్పము పెట్టి పూర్తి చేసి తులసీసహిత లక్ష్మీనారాయణ మహత్మ్యమును దీపదాన ఫలమును విని యనంతరము బ్రాహ్మణునకు గంధపుష్ప ఫలాదులొసగి తృప్తిపరచి వ్రతము పూర్తిచేయవలెను. ఇట్లే మానవుడు చేసినను ఇష్టముంగాంచును. ధర్మరాజది విని దీపదాన మహిమను జెప్పుమని యడుగగా వ్యాసుడు చెప్పుచున్నాడు. 'యుధిష్టిరా! దీపదానమహిమనెవడు చెప్పగల్గును ? కార్తిక శుద్ధ ద్వాదశి దినమున బృందావన సమీపమున దీపదానము చేయవలెను. ఒక దీపదానముచే ఉప పాతకములు పోవును. నూఱు చేసిన విష్ణు సారూప్యము గలుగును. అంతకెక్కువగాఁ జేసిన నా ఫలములు నేను జెప్పలేను. భక్తితో నొకవత్తితో దీపము బెట్టిన బుద్ధిశాలి యగును. నాలుగు వత్తులు వేసి వెలిగించిన రాజగును. పదివేసిన విష్ణుసాయుజ్యము

# క్షీరాబ్ధిద్వాదశి పూజావిధానం



నొందును. వేయివత్తులు వేసినచో విష్ణురూపుడగును. ఇది బృందావనములో చేసిన యెడల కురుక్షేత్రమందు జేసినంత ఫలము గలుగును. దీనికి ఆవునేయి మంచిది. నూవులనూనె మధ్యమము. తేనె యదమము. ఇతరములైన అడవినూనెలు కనీసము, ఆవునేయి జ్ఞానమోక్షముల నొసగును. నువ్వుల నూనె సంపదను కీర్తినిచ్చును. ఇప్పనూనె భోగప్రదము, అడవినూనె కామ్యార్థప్రదము, అందులో ఆవనూనె మిగుల కోరికలనిచ్చును. అవిసెనూనె శత్రుక్షయకారి. ఆముదము ఆయుష్షను నాశనము చేయును. బట్టె నేయి పూర్వపుణ్యమును దొలగించును. వీనిలో కొంచమైన ఆ వునేయి కలిసిన దోషపరిహారమగును. ఈ దీపదానములవలననే యింద్రాదులకు వారివారి పదవులు దొరకినవి. దీనివలన ననేక మహిమలు కలుగును. ద్వాదశి నాడు దీపదానము చేసిన శూద్రాదులను ముక్తిగాంతురు. బృందావనమందొక మంటపము గట్టి వరుసగా దీపపంక్తులు పెట్టి యున్న నెవడు చూచి యానందపడునో వాని పాపములన్నియు నశించును. ఈ దీపదాన మహిమను విన్నవారు చదివినవారు మోక్షప్రాప్తులగుదురు.' అని చెప్పగా విని

www.sanatanadharm.com

# క్షీరాబ్ధిద్వాదశి పూజావిధానం



ధర్మరాజు మహానందమును జెంది తులసీ మహత్మ్యమును జెప్పమని కోరగా వ్యాసుడు చెప్పుచున్నాడు. తులసీ మహిమ పూర్తిగా బ్రహ్మ కూడా చెప్పలేడు. అయినను ఆ బ్రహ్మ నారదునకు జెప్పినట్లు చెప్పుచున్నాను. కార్తికమాసమందు తులసిపూజ చేయువారుత్తమలోకము ను బొందుదురు. తుదకు ఉత్థానద్వాదశినాడైనను తులసిపూజ చేయనివారు కోటిజన్మలు చండాలులై పుట్టుదురు. తులసిమొక్క వేసి పెంచినవారు దానికెన్ని వేళ్ళు పారునో అన్ని మహాయుగములు విష్ణులోకమందుందురు. తులసీదళములు కలిసిన నీట స్నానమాడినవారు పాపము వదలి వైకుంఠమునకు బోవుదురు. బృందావనము వేసినవారు బ్రహ్మత్వము బొందుదురు. తులసి యున్న ఇంటిలో గాపురము చేయుట, తులసితోట వేసి పెంచుట, తులసిపేరులు దాల్చుట, తులసిదళము భక్షించుట, పాపహరములు. తులసి యున్న చోటునకు యమకింకరులు రారు. 'యానులే....' అను మంత్రమును బఠించు వారికి నే బాధయు నంటదు. యమకింకరులు దగ్గరకు రారు. ఈ తులసి సేవయందే ఒక పూర్వకథను జెప్పెద వినుము. కాశ్మీరదేశ వాసులగు హరిమేధసుమేధులను నిద్దఱు

www.sanatanadharm.com

# క్షీరాబ్ధిద్వాదశి పూజావిధానం



బ్రాహ్మణులు తీర్థయాత్ర చేయుచుండి యొక స్థలములో నొక తులసితోటను జూచిరి. చూచినతోడనే వారిలో సుమేధుడు భక్తితో బ్రదక్షిణ నమస్కారములు చేసెను. అది చూచి హరిమేధుడిదియే మని యడిగెను. సుమేధుడు ఇక్కడ నెండ బాధగా నున్నదని యొక్క మఱిచెట్టునండకుజేరి తులసికథ నిట్లు చెప్ప దొడఁగెను. పూర్వము దేవాసురులు సముద్రము చిలికినప్పుడు దానియందు ఐరావతము కల్పవృక్షము మొదలుగా నెన్నియో యుత్తమ వస్తువులు పుట్టెను. తర్వాత లక్ష్మీదేవి పుట్టెను. తర్వాత అమృతకలశము పుట్టెను. ఆ యమృతకలశమును జేత బూని మహానందము నొంది విష్ణువు ఆ కలశముపై నానందబాష్పములు విడువగా నందు ఈ తులసి పుట్టినది. ఇట్లు పుట్టిన తులసిని, లక్ష్మిని విష్ణువు పరిగ్రహించెను. ఇట్లు పరిగ్రహించి వేడుకతో తులసిని తొడమీద నుంచుకొని నీవు లోకముల పావనము జేయగలదానవగు మని ప్రేమ మీఱ బలికెను.

అందువలన నారాయణునకు తులసియందు ఎక్కువ ప్రీతి కలిగియుండును. అందువలన నేను తులసికి మ్రొక్కినాను. అని యా బ్రాహ్మణుండు పలుకుచుండగానే యామఱ్ఱి ఫెళ్ళుమని విరిగి కూలెను. ఆ చెట్టు

www.sanatanadharm.com
అనురానాథ్ అమర్

# క్షీరాబ్ధిద్వాదశి పూజావిధానం



తొఱ్ఱిలోనుండి ఇద్దరు పురుషులు వెలుపలకు వచ్చి దివ్యతేజముతో నిలిచియుండగా హరిమేధ సుమేధులు చూచి దివ్యమంగళ విగ్రహధారులైన మీ రెవరిని యడిగిరి. ఆ పురుషలను మీరే మాకు తండ్రులు గురువులు నని చెప్పి వారిలో జ్యేష్ఠుడిట్లనియెను. ' నేను దేవలోకవాసిని, నాపేరు ఆస్తికుడందురు. నేనొకనాడు అప్సరసలతోగూడి నందనవనమున గామవికారముచే మైమరచి క్రీడించుచుండగా మేము ధరించిన పుష్పమాలికలు పైనిబడి మా సందడివలన సమాధి చలించి యచ్చట తపస్సు చేయుచున్న రోమశమహాముని నన్ను చూచి నీవు మదోన్మత్తుడవై యిట్లు నాకలజడి కలిగించితివి గావున బ్రహ్మ రాక్షసుడవగు మని శపించి తప్పిదము పురుషునిది గాని స్త్రీలు పరతంత్రలు గనుక వారివలన తప్పు లేదని వారిని క్షమించి విడిచెను. అంతట నేను శాపమునకు వెఱచి యా మునిని వేడి ప్రసన్నుని జేయగా నాయన యనుగ్రహము గలిగి నీవెప్పుడు తులసిమహిమను, విష్ణుప్రభావమును విందువో అప్పుడు శాపవిముక్తుడవుగుదువని అనిగ్రహించెను. నేనును బ్రహ్మరాక్షసునై యీ చెట్టు తొఱ్ఱిలో జేరి మీ దయవలన నేడు శాపమోక్షణము

www.sanatanadharm.com అమర్

# క్షీరాబ్ధిద్వాదశి పూజావిధానం



నొందితిని' అని జెప్పి, రెండవవాని వృత్తాంతము చెప్పసాగెను. ' ఈయన పూర్వమొక మునికుమారుడిగా నుండి గురుకులవాసము జేయుచుండి ఒక యపరాధము వలన బ్రహ్మరాక్షస్సువగు మని గురువు వలన శాపము బొంది యిట్లు నాతో గలసియుండెను. మేమిద్దఱము మీదయ వలన బవిత్రులమైతిమి. ఇట్లు మమ్మనుగ్రహించినారు గాన మీతీర్థయాత్రాఫలము సిద్ధించినది.' అని చెప్పి వారిరువురు వారిత్రోవను బోవగానే బ్రాహ్మణులిద్దఱు ఆశ్చర్యానందములతో మునిగి తులసి మహిమను బొగడుచు యాత్రముగించుకొని యిండ్లకేగిరి. ఈ కథను ఎవరు విన్నను వారు సర్వపాపములు వదలి యుత్తమగతిని జెందుదురని బ్రహ్మ నారదునకు జెప్పెను.' అని వ్యాసుడు చెప్పి ధర్మరాజా ! ఇట్లు క్షీరాబ్ధివ్రతము జేసి తులసి కథ విన్నవారుత్తములగుదురు.









Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

అమరానాథ్ అమర్

www.sanatanadharm.com

# క్షీరాబ్ధిద్వాదశి
# పూజావిధానం

క్షీరాబ్ధిద్వాదశి
పూజావిధానం

క్షీరాబ్ధిద్వాదశి - పూజావిధానం



Amaranath Amar